సాక్షి
తిరుపతి

ఆదివారం । 30 । జూలై । 2023



రాయలసీమ ద్రోహి చంద్రబాబు

చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మండిపడ్డారు. - 8లో



వారు సేవకులు

తిరుమల: వలంటీర్లు సేవకులని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	26
చిత్తూరు	35	26
తిరుమల	30	22
గూడూరు	36	28
నగరి	36	27

అవినీతికి కేరాఫ్ బాబు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు : రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్ అంటే చంద్రబాబు నాయుడని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శనివారం పుంగనూరులో నిర్వహించిన వార్డు బాట అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు ప్రాజెక్టులపై ఏమాత్రం అవగాహన లేదని, కాసులకు కక్కుర్తి పడి పోలవరం ప్రాజెక్టును జాప్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టును డబ్బుల కోసమే రూ.15వేల కోట్లతో చేస్తామని నెత్తికెత్తుకున్నారని మండిపడ్డారు. పోలవరం సందర్శన పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కాలువలు తవ్విస్తే అసెంబ్లీలో నానా యాగీ చేసిన చంద్రబాబు, మళ్లీ అదే కాలువలతో పట్టిసీమ ప్రాజెక్టు పేరిట వాడుకున్నారని వివరించారు. రాజన్న హయాంలోనే హంద్రీ–నీవా 95శాతం పూర్తయ్యిందని, చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో సొంత నియోజకవర్గం కుప్పానికి కూడా నీరు అందించలేదని వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కుప్పానికి నీరు అందించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం ధరల్లో పోలవరం నిర్మాణానికి రూ.55వేల కోట్లకు పైగా ఖర్చువుతుందని వివరించారు. బాబు నిర్వాకం వల్ల కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయకపోవడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపారన్నారు. అందులో భాగంగానే అనుమతులు సాధించి పనులు వేగవంతం చేశారని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆరోగ్యశ్రీ, 108ను ప్రవేశపెట్టి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో నిలిచిపోయారు. అమ్మ ఒడి, ఆసరా తదితర పథకాలతో సీఎం వైఎస్ జగన్ చరిత్ర సృష్టిస్తున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు, ఆయన పుత్రుడు లోకేష్, దత్తపుత్రుడు పవన్‌తో కలసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, ఎమ్మెల్యేలను, ఎంపీలను దూషిస్తున్నారని మండిపడ్డారు. 2024 తర్వాత టీడీపీ అడ్రస్ గల్లంతు కావడం తథ్యమని స్పష్టం చేశారు.



పుంగనూరు వార్డుబాటలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

యూత్ ఐకాన్ సీఎం జగన్

- జగనన్న పాలనలో క్రీడలకు ప్రాధాన్యం
- ఆడుదాం ఆంధ్రతో రాష్ట్రంలో క్రీడా విప్లవం
- మంత్రి ఆర్కే.రోజా

తిరుపతి సిటీ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహించి యూత్‌కు ఐకాన్‌గా నిలిచారని రాష్ట్ర పర్యాటక, క్రీడాశాఖా మంత్రి ఆర్కే.రోజా తెలిపారు. శనివారం తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిగా జరుగుతున్న ఏపీ స్టేట్ జూనియర్ బ్యాడ్మింటన్ అండర్ -19 చాంపియన్‌షిప్ పోటీలను ఆమె ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం క్రీడలకు ఇంత పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. జగనన్న పాలన క్రీడలకు స్వర్ణయుగమని కొనియాడారు. గత ఏడాది డిసెంబర్‌లో నెల పాటు క్రీడా సంబరాలు, సీఎం కప్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్టు గుర్తుచేశారు. త్వరలో రాష్ట్ర పండుగలా 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా విప్లవం రాబోతోందని, యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు సరైన వేదికగా ఇది నిలవనుందని తెలిపారు. సుమారు 15,004 సచివాలయాల నుంచి 2 లక్షలా 99వేల మంది క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనున్నట్లు తెలిపారు. ప్రయత్నంలో లోపం లేకుండా శ్రమిస్తే ఫలితం దాసోహమవుతుందన్నారు. గత ప్రభుత్వాలు క్రీడారంగాన్ని విస్మరించాయని, అంతర్జాతీయ పోటీలలో జాతీయ జెండాను రెపరెపలాడించిన క్రీడాకారులకు ఎటువంటి సహాయం చేయలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. మేయర్ శిరీషా మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.30 కోట్లతో మహిళలు, పురుషులకు వేర్వేరుగా వ్యాయామశాలలు, ఇండోర్ స్టేడియం నిర్మాణంలో ఉందన్నారు. అనంతరం మెయిన్ డ్రా పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు మంత్రితో కలిసి ముఖ్యఅతిథులు షటిల్ బ్యాడ్మింటన్ ఆడారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారకనాథ్, చిత్తూరు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఆనందరెడ్డి, సెట్విన్ సీఈఓ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, మురళి, పలు జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

నేడు క్వార్టర్ ఫైనల్స్

స్టేట్ జూనియర్ బ్యాడ్మింటన్ అండర్–19 చాంపియన్ షిప్‌లో భాగంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఆదివారం జరగనున్నాయి. శనివారం 74 మెయిన్ డ్రా మ్యాచ్‌లలో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. పురుషులు, మహిళ విభాగాల్లో తొలి రౌండ్ మ్యాచ్‌లు ముగిశాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో నెగ్గిన క్రీడాకారులు ఆదివారం జరగనున్న క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడనున్నారు.





బ్యాడ్మింటన్ ఆడుతున్న మంత్రి ఆర్కే.రోజా, మేయర్ శిరీష, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

హెచ్‌ఎంలకు నాయకత్వ లక్షణాలు అవసరం



రెండో విడత శిక్షణలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

రామచంద్రాపురం: పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని డీఈఓ శేఖర్ అన్నారు. శనివారం మండలంలోని సీరామాపురం వద్ద గల వెరిటాస్ సైనిక్ స్కూల్లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలకు చెందిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్‌షిప్‌పై రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మొదటి విడతగా నాలుగు జిల్లాలకు చెందిన వంద మందికి పైగా ప్రధానోపాధ్యాయులకు రెసిడెన్షియల్ ట్రైనింగ్ అందించినట్లు చెప్పారు. ఈ శిక్షణలో తరగతి గది బోధనను విజయవంతంగా నిర్వహించడానికి 28 రకాల ప్రవర్తనా నియమాలను వివరించినట్లు తెలిపారు. రాష్ట్ర పరిశీలకులు శారద, సాయికృష్ణ, జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆనంద్‌రెడ్డి, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మధు, మండల విద్యాశాఖాధికారులు జయవేలు, భాస్కర్‌బాబు, జనార్దన్‌రాజు, ప్రేమలత, గున్నయ్య, ఆంజనేయులు, రాజారాం, సెక్టోరియల్ అధికారులు రాము, సారథి, కళ్యాణ్ పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

- సీమ ప్రాజెక్టులకు సమాధి కట్టిన నీచుడు
- గడప గడపలో ఎమ్మెల్యే భూమన ధ్వజం



సీఎం జగనన్న సంక్షేమ పథకాలు వివరిస్తున్న టీడీపీ మహిళా నాయకురాలు లలితమ్మ

తిరుపతి మంగళం: రాయలసీమ ద్రోహి చంద్రబాబు నాయుడు అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ధ్వజమెత్తారు. రాయలసీమవాసిగా ఉండి, 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి.. రాయలసీమకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తిరుపతి ఎమ్మార్‌పల్లి 19వ డివిజన్‌లో శనివారం గడప గడప కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఒక్క సహాయం కూడా చేయలేదని ఆరోపించారు. గాలేరు–నగరి, హంద్రీ–నీవా, తెలుగుగంగ ప్రాజెక్టులను తన స్వార్థం కోసం సమాధి చేశారని మండిపడ్డారు. రాయలసీమకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్యాయం చేశారంటూ చంద్రబాబు విమర్శించడం దెయ్యాలువేదాలు వల్లించినట్టుందని ఎద్దేవా చేశారు. సీమకు తీరని ద్రోహం చేసిన చంద్రబాబు తన అనుకూల పత్రికలు, చానళ్లలో.. సీమకు వైఎస్ జగన్ ఏమీ చేయలేదంటూ ప్రచారం చేయిస్తుంటే నమ్మడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరన్నారు. వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే గాలేరు–నగరి, హంద్రీ–నీవా ప్రాజెక్టులు చేపట్టారని తెలిపారు. తెలంగాణా వాసుల అభ్యంతరాలను కూడా లెక్కచేయకుండా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 12 వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచారని గుర్తుచేశారు. చిత్రావతి ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే 1985లో గాలేరు- నగరి, హంద్రీ–నీవా ప్రాజెక్టులను ఎన్టీ రామారావు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ ఆరణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయన దేవుడయ్యా!

'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల దేవుడయ్యా. ఆ బిడ్డ పెట్టిన పథకాలు లేకుంటే పేదవాళ్లు చానా కష్టాలు పడేవారు. కూటికి కూడా ఇబ్బందులు పడేవారు. ఆయన దయవల్ల దిగుల్లేకుండా బతుకుతున్నారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి' అంటూ 19వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకురాలు లలితమ్మ సంతోషం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను పూసగుచ్చినట్టు చెప్పి సంబరపడ్డారు. జగనన్న మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. జగనన్న పాలనలో అందరికీ మంచి జరుగుతోందని ప్రచారం చేశారు.

తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు

– డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి తుడా: ఆధ్యాత్మిక తిరుపతి నగర దశను మార్చే విధంగా 18 మాస్టర్ ప్లాన్ రోడ్లకు శ్రీకారం చుట్టినట్టు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు, నగరంలోని ఇంటర్నల్ రోడ్లు, ఫ్రీలెఫ్ట్‌లు, రోడ్ల విస్తరణపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి నగరంలో రాబోవు 50 ఏళ్ల అవసరాలను గుర్తించి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. నగరంలో మొత్తం 18 మాస్టర్ ప్లాన్ రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో ఎనిమిది మాస్టర్ ప్లాన్ రోడ్లు ఆధునికంగా నగరవాసులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. బస్టాండుకు కేవలం 50 మీటర్ల దూరం, తూర్పు వైపు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోవడం బాధాకరమన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

మాస్టర్ ప్లాన్ రోడ్లతోపాటు నగరంలోని అన్ని ఇంటర్నల్ రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించినట్టు భూమన అభినయ్ తెలిపారు. 50 డివిజన్లలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. డిసెంబర్ నాటికి తిరుపతి నగర రూపు రేఖలు మార్చేలా అభివృద్ధి ఉండబోతోందన్నారు. ఏడు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులను గుర్తించి ఫ్రీ లెఫ్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా ప్రతిష్టాత్మక శ్రీనివాస సేతు ఫ్లైఓవర్‌తో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, వినాయకసాగర్, క్రికెట్ స్టేడియం, డిస్ట్రిక్ట్ ఆర్ట్ స్టూడియో వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తిరుపతి నగర భవిష్యత్‌ను మార్చే అభివృద్ధి ఉద్యమ స్ఫూర్తితో చేపట్టామని చెప్పారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.

The Chittoor District Co-Operative Central Bank Ltd., Chittoor

AUDITED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2023

BALANCE SHEET FOR THE YEAR 2022-2023 (Amt in Rs.)

LIABILITIES	As on 31/03/2023	As on 31/03/2022
Share Capital	84,16,93,657	81,19,43,372
Reserves & Surplus	2,27,15,61,889	2,15,94,37,609
Deposits	8,57,13,08,229	7,97,64,57,959
Borrowings	7,78,38,96,488	8,43,06,28,446
Other Liabilities & Provisions	67,51,80,493	41,48,19,424
Branch Adjustments	2,03,00,868	2,03,38,868
TOTAL	20,16,39,41,624	19,81,36,25,678
ASSETS		
Cash on Hand , Balance with Banks	83,64,98,533	75,72,89,311
Investments	3,06,76,58,954	4,97,39,50,922
Loans and Advances	15,63,91,88,223	13,55,99,56,495
Fixed Assets	12,28,33,546	11,96,70,926
Other Assets	49,77,62,367	40,27,58,024
TOTAL	20,16,39,41,624	19,81,36,25,678
Contingent Liabilities	10,00,000	10,00,000
PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31/03/2023 (Amt. in Rs)		
INCOME		
Interest Earned	1,47,18,86,609	1,24,13,10,964
Other Income	5,05,32,467	7,37,89,431
TOTAL	1,52,24,19,076	1,31,51,00,395
EXPENDITURE		
Interest Expended	99,22,16,697	81,81,14,514
Operating Expenses	33,40,58,266	31,66,84,136
Provisions and Contingencies	4,43,41,380	3,65,80,191
TOTAL	1,37,06,16,343	1,17,13,78,841
PROFIT	15,18,02,733	14,37,21,554
Income Tax	4,00,00,000	3,50,00,000
TOTAL	11,18,02,733	10,87,21,554
APPROPRIATIONS		
Statutory Reserve	6,70,81,640	6,52,32,933
Dividend Equilisation Fund	1,67,70,410	1,63,08,233
Investment Fluctuation Fund	1,09,81,953	1,08,72,155
Common Good Fund	1,11,80,273	1,08,72,155
Building Fund	55,90,137	54,36,078
Agriculture Credit Stabilisation Fund	1,38,320	-
Education Fund	60,000	-

GROWTH INDICATOR
Gross Profit Rs.1961.44 Lakhs YoY Growth 8.79%
Net Profit Rs.1118.03 Lakhs YoY Growth 2.83%
Business Per Branch Rs.6371.18 Lakhs YoY Growth 12.42%
Business Per Employee Rs.1301.64 Lakhs YoY Growth 13.63%
Own Funds Rs.31132.56 Lakhs YoY Growth 4.77%
Deposits Rs.85713.08 Lakhs YoY Growth 7.46%
Advances Rs.156391.88 Lakhs YoY Growth 15.33%
Total Business Rs.242104.96 Lakhs YoY Growth 12.42%
Gross NPA 3.65% YoY (-0.70) bps
Net NPA 1.01%

B.Janardhana Reddy, Mohan Sampath & Janardhana, Chartered Accountant — E.Manohar Goud, Chief Executive Officer — Smt M.Reddemma, Chairperson